


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 22 జనవరి 2026 పేజీలు 06


## కేస్లాపూర్ నాగోభ దేవాలయాన్ని దర్శించిన మంత్రి సీతక్క,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ఇంద్రవెల్లి ఆదివాసీల ఆరాధ్యదైవంగా ప్రసిద్ధి చెందిన ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోభ దేవాలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నాగోభ దేవతకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ రాజర్షిష, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క,ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. నాగోభ దేవత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రానికి అభివృద్ధి, శాంతి సమృద్ధి కలగాలని మంత్రి సీతక్క, ఆత్రం సుగుణక్క ప్రార్థించారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు కేస్లాపూర్ నాగోభ దేవాలయం ప్రతీకగా నిలుస్తోందని, ఇలాంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా నేతలు తెలిపారు.



## 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ కె. హరిత





**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం ఉదయం ప్రార్థన సమయానికి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన విధానాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను పాఠ్యాంశాలు అర్థం కాని పక్షంలో ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, వార్షిక పరీక్షలకు ఏకాగ్రతతో సిద్ధం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేంద్రీయ విద్యాలయం ద్వారా

## గుణాత్మక విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన గుణాత్మక విద్య అందించబడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరుగుతూ ఉంటాయని, ఈ




నేపథ్యంలో వారి పిల్లలకు విద్యా సంవత్సరంలో ఆటంకం కలగకుండా ఈ విద్యాలయాల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి నిర్ణీత సీట్లు కల్పించడం జరిగిందని, సీట్ల ఎంపికలో పూర్తి పారదర్శకంగా లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంగీతం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు, చిత్రలేఖనం ఇతర విభాగాలలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ అద్భుతాలు సృష్టించగలరని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, కష్టపడి పని చేయడం, టీం వర్క్ అలవాటు అవుతుందని తెలిపారు. ఇతర పాఠశాలలతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యా విధానాలు వేరుగా ఉంటాయని తెలిపారు. విద్యాలయ భవనాలలో పూర్తి సౌకర్యాలు కల్పించబడి, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే భావితరాలను తీర్చిదిద్దడం జరుగుతుందని,



ప్రీ స్కూలింగ్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని, విద్యాలయంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరిగిందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, అన్ని రంగాలలో క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు మాత్రమే కాకుండా అందరితో స్నేహభావంతో కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. బాలల సంరక్షణ కొరకు 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కొనసాగిన నిర్మల్ ఉత్సవాలు

### - ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రెండవ రోజు మంగళవారం నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఉదయం నుంచి భారీ సంఖ్యలో నిర్మల్ పట్టణంతోపాటు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన సందర్శకులు పాల్గొన్నారు. స్టాల్స్ సందర్శించి, ఉత్సవాల వినోదాన్ని అనుభూతి చెందారు. చిన్నారులు కేరింతలు కొడుతూ ఉత్సాహంతో ఆటలు ఆడుకున్నారు.సాయంత్రం



నుంచి రాత్రి వరకు, సందర్శకులతో ఎన్టీఆర్ మినీ స్టేడియం కిక్కిరిసిపోయింది. మంగళవారం రాత్రి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. సెల్ఫీ పాయింట్ వద్ద చిన్నారులతో ఫోటోలు దిగారు. మిగిలిన మూడు రోజుల పాటు మరింత ఉత్సాహభరితంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. నిర్మల్ ఉత్సవాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

**నస్పూర్, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల కార్పొరేషన్ నస్పూర్ పట్టణములోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో నూతనగా నిర్వహిస్తున్న బాలసదనం భవనం పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం పరిశీలించారు.నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



# చదువుతోపాటు ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- అష్ట సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్- అష్ట జడ్పీ పాఠశాలలో అట్టహాసంగా 'సీఎం కప్' క్రీడలు - 160 మంది క్రీడాకారుల ఉత్సాహభరిత భాగస్వామ్యం - ప్రతిభ చాటిన గ్రామీణ క్రీడాకారులు**





**ముధోల్ , సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని అష్ట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం 'సీఎం కప్' రెండవ ఎడిషన్ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మంగావ్ క్లస్టర్ పరిధిలోని అష్ట, బ్రహ్మంగావ్, గన్నోరా, రువ్వీ, విటోలి, విటోలి తాండా గ్రామాలకు చెందిన సుమారు 160 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలను ముధోల్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) గోపిడి రమణ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కాజా మోహినోద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాల్లో జరిగిన పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రమశిక్షణతో శ్రమించి గ్రామ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు ఆటలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల కోసం ప్రభుత్వం ఇలాంటి గొప్ప వేదికను కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగావ్ సర్పంచ్ మౌనిక మహేందర్ రెడ్డి, విటోలి సర్పంచ్ దిగంబర్, విటోలి తాండా సర్పంచ్ రాథోడ్ జయశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామ్మోహన్, పీఈటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, పీడీ పెరుమండ్ల కృష్ణ, లోలం మురళి, ఉపసర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, పంచాయతీ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ముధోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి యం . శ్రీనివాస్ ,వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

## సూర్య క్యాలండర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజాస్వామ్యం కాపాడడంలో పత్రికల పాత్ర చాలా ముఖ్యమైందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం రోజున ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో సూర్య దినపత్రిక క్యాలెండరు



ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్య దినపత్రిక పేద ప్రజల పక్షాన నిలబడుతుందని , వాస్తవాలను ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికా యాజమాన్యం, సిబ్బంది, రిపోర్టర్లు చేస్తున్న కృషిని కొనియాడారు. సూర్య దినపత్రిక ప్రజలే యాజమాన్యులుగా, కార్మిక, కర్షక , అనగారిన ప్రజల కోసం సమస్యలను ప్రచురిస్తున్న దినపత్రిక అని అన్నారు. ఇందులో ఖానాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పడాల లక్ష్మీనారాయణ, సీనియర్ రిపోర్టర్ రాచమల్ల రాజశేఖర్, సూర్య దినపత్రిక రిపోర్టర్ రాజేశ్వర్, నాయకులు దయానంద్, రాజుర సత్యం, తోట సత్యం, అబ్దుల్ మజీద్, గంగనర్సయ్య ,అమనుల్లా ఖాన్, వీరేష్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించండి: ఆడే జైపాల్

**గుడిహత్నూర్ జనవరి 21 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని ముత్నూర్ తాండా గ్రామపంచాయతీ నుండి పంచాయతీ పరిధిలోని చెరుకువై కొలాంగూడా వెళ్లే రహదారి మధ్యలో నాల ప్రవహించడం వల్ల గ్రామంలోని వృద్ధులకు, విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని మండల సామాజిక కార్యకర్త ఆడే జైపాల్ అన్నారు. వర్షాకాలంలో వర్షం నీరు ఆగి పోవడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగి గ్రామంలో అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా వెళ్లలేని



పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో ఇంతియాజ్ కు చిన్న బ్రిడ్జి లేదా సిసి రోడ్డు మంజూరు చేసి వారి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

**కాగజ్ నగర్, జనవరి 21,సూర్య మేజర్ న్యూస్:**

మార్కండేయ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్ల గౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటీ హాల్లో మార్కండేయ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా భవన కమిటీ సభ్యులు సిందం చంద్రయ్య ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాపల్లి సదానందం,గుల్లపల్లి నాగేశ్వరరావు, వడ్నాల వెంకన్న, దోమల సురవర్ధన్, గడదాసు మల్లయ్య, నూతి సుదర్శన్, కొంపల్లి సుదర్శన్, కొప్పుల శంకర్, ఆల్లి గురువయ్య,దండే భీమయ్య, బంక శ్రీనివాస్, తేలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**సారంగాపూర్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు మండలంలోని చించోలి (బి) ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై




సత్తా చాటారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి లో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలకు అనన్య,తబస్సుమ్,ఈశ్వర్,ఎంపికయ్యారని,డోర్నకల్( మహబూబా బాద్ )లో జరిగే అండర్ 14 రగ్బీ పోటీలకు కార్తీక్,సరిత,నిత్యశ్రీ ,లాస్య,ఎంపిక అయ్యారని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునీందర్ రాజు,పీడీ అన్నపూర్ణ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను,పీడీ అన్నపూర్ణను, గ్రామ సర్పంచ్ వన్నెల సాయన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు తదితరులు అభినందించారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర కు ఆహ్వానం

### - ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కొట్నాక గణపతికి ఆహ్వానం

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యానీ మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల చిన్నరెడ్డిపల్లి స్టేజ్ వద్ద వెలసిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవాలు ఈ నెల 28 నుండి 31 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు బుధవారం జిల్లా ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కొట్నాక గణపతికి ఆహ్వానం చేసిన సభ్యులు ఈ కార్యక్రమం లో కన్నెపల్లి సర్పంచ్ తుమ్రం మాన్కు,వెడ్మ శంకర్, నిర్వాణ కమిటీ అధ్యక్షులు గుండం రారాజు ఉపాధ్యక్షులు జంగు, ప్రధాన కార్యదర్శి కూడ్మేత అర్జున్, కోశాధికారి తిరుపతి, గేడం శీను, మంగరాజు, బద్ది మహేంద,ర్ , రాజ్ కుమార్, సుశాంత్, పాల్గొన్నారు.



## కర్జెల్లి రేంజ్‌లో ట్రైనింగ్ ఐఎఫ్ఎస్ అధికారుల సందర్శన

**చింతలమానేపల్లి, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జెల్లి అటవీ రేంజ్‌ను నలుగురు ట్రైనింగ్ ఐఎఫ్ఎస్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా కర్జెల్లి రేంజ్ పరిధిలోని దింద, బండేపల్లి బీట్‌లలో అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న పోడు భూములు,



వాటిని రిట్రీవల్ చేసిన విధానాలపై అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కర్జెల్లి రేంజ్‌లో అటవీ శాఖ చేపట్టిన వివిధ అటవీ అభివృద్ధి పనులను పరిశీలించి, వాటి అమలు తీరు, ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఎంపీసీఏ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ ప్రోగ్రామ్లో భాగంగా చిత్తం ట్రాన్సెక్ట్ వాక్‌లో ప్రత్యక్షంగా పాల్గొని, అడవి జంతువుల సర్వే నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్ర అధికారి సుభాష్ పాల్గొని ట్రైనింగ్ ఐఎఫ్ఎస్ అధికారులకు అవసరమైన సమాచారాన్ని అందించారు. ఈ సందర్శనలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ కు

## పార్టీ టికెట్ కొరకు దరఖాస్తులు

**రామకృష్ణాపూర్, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎలక్షన్ల సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ నుండి బిజెపి పార్టీ టికెట్ ఆశిస్తూ పోటీచేసే ఆశావాహుల నుండి బుధవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ కు పార్టీ టికెట్ కొరకు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ల పోశం, ఎన్నికల కో కన్వీనర్ బంగారు వేణు, జిల్లా కార్యదర్శి మంత్రి రామయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు వైద్య శ్రీనివాస్, నోముల పృధ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టంపై పౌర సంబంధాల అధికారులు, సహాయ పౌర సంబంధాల అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల ఎన్ ఐ సి కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని శాఖల పౌర సంబంధాల అధికారులు, సహాయ పౌర సంబంధాల అధికారులకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పౌర సంబంధాల అధికారులు, సహాయ పౌర సంబంధాల అధికారులు సమాచార హక్కు చట్టం-2005 పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారితనం ఉంటుందని, జిల్లా అధికార యంత్రాంగం అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. సమగ్ర విధి నిర్వహణ, అవినీతి నియంత్రణ సమాచార హక్కు చట్టం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. అర్జీదారుడు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని, సమాచార హక్కు చట్టం సామాన్యుడి హక్కు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం శిక్షకులు జి.కిషన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి మనీశ్వర్‌కు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పవన్ కుమార్ ఘనంగా సన్మానం



**భైంసా రూరల్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్** భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరో ఘన విజయాన్ని సాధించింది. కళాశాలలో ఎంపిసిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అన్నవరపు మనీశ్వర్,తండ్రి పేరు దత్తత్రి ఇటీవల నిర్వహించిన భారత నేవీ ఎస్ఎస్ఆర్(సీనియర్ సెకండరీ రిక్రూట్)గా ఎంపికై కళాశాలకు గర్వకారణంగా నిలిచారు.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి,పట్టుదలతో చదువుతూ కఠినమైన పోటీ పరీక్షలను ఎదుర్కొని ఈ విజయం సాధించడం ప్రశంసనీయమని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. మనీశ్వర్ సాధించిన ఈ ఘన విజయం ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఒక ప్రేరణగా నిలుస్తోంది.ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పవన్ కుమార్ పాండే మాట్లాడుతూ"అన్నవరపు మనీశ్వర్ సాధించిన విజయం మా కళాశాల విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం.విద్యార్థులు కష్టపడి చదివి, పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకుంటే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు. ఇలాంటి విజయాలు మిగతా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి అని తెలిపారు.మనీశ్వర్ విజయం సందర్భంగా కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్, అధ్యాపకులు డాక్టర్ జే.భీమారావు, డాక్టర్ పి.గంగారెడ్డి,యు. రవికుమార్,డాక్టర్ శంకర్,డాక్టర్ ఓం ప్రకాశ్,డాక్టర్ సంతోష్,డాక్టర్ కల్పన,డాక్టర్ నాహేద,హర్షియాసుల్తానా, శ్రావణ్య,జి.కిషన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# భైంసా మున్సిపాలిటీలో జనసేన జెండా ఎగరవేస్తాం




**భైంసా టౌన్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్** జనసేన పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మున్సిపల్ కో ఆర్డినేటర్ సంపత్ కుమార్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాల్లూరి గారి సూచనల మేరకు భైంసా పట్టణ జనసేన కార్యాలయంలో పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.జనసేన పార్టీ భైంసా మున్సిపాలిటీలో పోటీ చేయడానికి ఆశవహులు పార్టీ కార్యకర్తల నుండి దాదాపు 12 వార్డుల నుండి దరఖాస్తులు వచ్చాయని,ఇంకా 3 స్థానాలు కలిపి జనసేన పార్టీ 15 స్థానాల్లో బలంగా పోటీ చేసి చైర్మన్ పీఠం దక్కించుకోవడానికి సిద్ధంగా వుందని జనసేన పార్టీ భైంసా పిఓసి ఎ సుంకేట మహేష్ బాబు పత్రిక ప్రకటనలో తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీభైంసాపట్టణ నాయకులు రామోజీవార్ గంగప్రసాద్, పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

# యువకులకు వాలీబాల్ కిట్ అందజేసిన ఎస్సై అనిల్ కుమార్

**పెంచికల్ పేట్, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్:**



పెంచికల్ పేట్ మండలం బొంబాయిగూడ గ్రామ పంచాయతీ ఎర్రగుంట గ్రామ యువకులకు సర్పంచ్ పొట్టే ఉమా మహేష్ ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదుగా యువకులకు వాలీబాల్ కిట్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు పోటీతత్వాన్ని పెంచుతాయి. వీటి వల్ల యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి పాగిడే రఘునాథ్, వార్డు మెంబర్ మల్లేష్, సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన సిఐ గా

## బాధ్యతలు స్వీకరించిన పర్స రమేష్



**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.** రాష్ట్ర పోలీస్ శాఖలో జరిగిన తాజా బదిలీల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ విభాగంలో ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ప్రమోషన్ పొంది మందమర్రి నూతన సీఐ గా నియామకమైన పర్సా రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన సీఐ శశిధర్ రెడ్డి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కరీంనగర్ ట్రాఫిక్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న రమేష్‌ను పట్టణ సీఐగా బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన నూతన సిఐ రమేష్ ను సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సీఐ పర్స రమేష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసు లకు సహకరించాలని ఆయన కోరారు. సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిసంరక్షణకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన శశిధర్ రెడ్డి కి పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

## దంతన్‌పల్లిలో వైభవంగా

# గృహప్రవేశ మహోత్సవం

**- నూతన గృహాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**- అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ఉట్నూర్ మండల పరిధిలోని దంతన్‌పల్లి గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన లింగంపెల్లి తారమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహానికి నిర్వహించిన గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజమాని తారమ్మను పట్టు చీర అందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గానికి



3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఇప్పటివరకు జిల్లాకు రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తూ, పనుల పురోగతిని బట్టి వారం వారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గృహ యజమాని తారమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి: సత్యరాజ్

**గుడిహత్నూర్ జనవరి 21 మేజర్ సూర్య న్యూస్:**

విద్యార్థులకు చదువుతూనే బంగారు భవిష్యత్తు ఉంటుందని అందుకోసమే ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రత్నసాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు. బుధవారం మండలంలోని



లింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల కొరకు రూపాయలు ఐదువేలు విలువ చేసే మైక్ సెట్ మల్టీమీడియా స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మరియు పాఠశాల అభివృద్ధికై రత్నసాన్వి వెల్ఫేర్ సొసైటీ సేవలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది సత్యరాజ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ చరణ్ సింగ్, పాఠశాల కమిటీ చైర్మన్ విష్ణు కాంత్, గ్రామస్తులు గణేష్ ,ఓం కుమార్, కృష్ణ ,రాజు రాహుల్ ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో మానసిక ప్రశాంతత

## ఎంపీడీఓ లక్ష్మికాంతారావు

**సారంగాపూర్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

క్రీడలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని,మండల ఎంపీడీఓ లక్ష్మీకాంతారావు అన్నారు.సీఎం కప్ క్లస్టర్ పరిధి ఆటల పోటీలలో భాగంగా మండలం లోని జాం,పోన్కూర్ క్లస్టర్ పరిధిలో విద్యార్థులకు,యువతీ యువకులకు పలు రకాల క్రీడలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ




కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది,మండల విద్యాధికారి మహేందర్ పోన్కూర్ సర్పంచ్ కొత్తింటి మల్లేష్,ఉప సర్పంచ్ సోహెల్,వార్డ్ మెంబెర్ సాగర్,జవులి సర్పంచ్ సురేందర్,కౌట్ల (బి )సర్పంచ్ బాల్గురి అజయ్,ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,లింగాపూర్ సర్పంచ్ ప్రతాప్, ప్రధానోపాధ్యాయులు సాయన్న,వ్యాయామ ఉపాధ్యాయులు నవీన్,కవిత,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతలు స్వీకరించిన

## నూతన ఎస్సై నరేష్

**మందమర్రి, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ నూతన ఎస్సైగా జి నరేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన రాజశేఖర్ బదిలీపై కొటపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లగా భూపాలపల్లి ఎస్సైగా విధులు నిర్వహించిన నరేష్ బదిలీ పై మందమర్రికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై జి నరేష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తానని అన్నారు. ఇదే సందర్భంగా అసాంఘిక చాట్యర్యాలకు పాల్పడే వారిపై, చట్టాన్ని ఉల్లంఘించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలను అరికట్టడంతో పాటు మహిళల పట్ల అసభ్యంగా




ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రజలు పోలీస్ సహాయం కోసం డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీస్ సహాయాన్ని పొందాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**



ఏరియాలోని ఆర్కే1ఎ గని సమీపంలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన బోనాల పండుగకు ముఖ్య అతిథిగా ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వార్లకు బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణలో జరిగే అతిపెద్ద జాతర సమ్మక్క సారక్క జాతర అని అన్నారు. జాతరను ఏరియా లోని ఆర్కే 1ఎ గని వద్ద ఈ నెల 28 నుండి 31 వరకు జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సింగరేణి ఉద్యోగులు మేడారంకి వెళ్లి మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్లేవారని, తద్వారా సింగరేణిలో గైర్హాజరు శాతం పెరిగేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం మేడారం తరహాలో ఆర్కే1ఎ సమీపంలోలో జాతర నిర్వహించేందుకు తొలిసారిగా 1986సంలో జాతర ప్రారంభించినట్లు వివరించారు. గత 40 సం.గా ప్రతి రెండు సంవత్సరాలకి వచ్చే ఈ పండగని వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంతో పాటు రామకృష్ణాపూర్, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు, ఉద్యోగులు వేలాదిమందిగా అమ్మవార్లను దర్శించుకుంటారన్నారు. భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తాగునీరు, విద్యుత్ దీపాలు, రాత్రి ఉండాలనుకునే వారికోసం పోలీసు బందోబస్తు, సాంస్కృతిక కార్యక్రమాలు, అనుక్షణం సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం, పుర ప్రముఖులు, సీసీ కెమెరాల నిఘాలో, మీడియా సాక్షిగా హుండీ లెక్కింపు జరుగుతుందని, అనంతరం అమ్మవారి పేరు మీద తీసిన బ్యాంక్ అకౌంట్ లో సమకూరిన నిధిని అకౌంట్ లో వేస్తామని తెలిపారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు, ఉద్యోగులు, అమ్మవారి దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జీవిఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, కెకె ఓసిపి ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్,ఏరియా ఇంజనీర్ ఈ&ఎం బాలాజీ భగవతి,డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్,డీజీఎం ఎఫ్&ఎ ఆర్వీఎస్సార్కె ప్రసాద్, సివిల్ ఎస్ఈ శ్రీధర్, ఎన్విరానైంటల్ అధికారి వెంకట్ రెడ్డి, పర్చేస్ అధికారి బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, డిపై మేనేజర్ ఐటి రవి, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు భీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్,ఏరియా సీనియర్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### జిల్లాలో విద్య వైద్యం, రోడ్ల సౌకర్యాలపై

# దృష్టి సారించాలి

**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో విద్య, వైద్య, రవాణా సౌకర్యాలపై దృష్టి సారించాలని కోరుతూ డివైఎఫ్ఐ, కెవిపిఎస్, టీపిజిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కే హరిత ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా లో ఉన్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా




సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలో విద్యా వైద్యం రోడ్డు సౌకర్యాలు లేక జిల్లాలో ఉన్న విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఉన్నత విద్య చదువుకోవాలంటే కళాశాలలో ఇతర జిల్లాకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. జిల్లాలో రెగ్యులర్ విద్యాశాఖ అధికారులు లేకపోవడంతో తనిఖీలు కూడా లేవని అదేవిధంగా క్రీడమ్ మైదానం లేక క్రీడాకారులు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో పరికరాలు ఉన్నప్పటికిని టెక్నీషియన్స్, రోగులు ఇబ్బందులు పడుతున్నారు పెద్ద సమస్య వస్తే ఇతర జిల్లాకు రిఫర్ చేస్తున్నారని ఆసుపత్రి పై దృష్టి సారించాలని సూచించారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు టీకానంద్, కార్తీక్, దినకర్, మాలాశ్రీ, నిఖిల్ ఉన్నారు.

### శిశు మందిర్ పాఠశాలలో

## న్యాయ అవగాహన సదస్సు

**భైంసా టౌన్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయం పులే నగర్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ అడ్వకేట్ తాడేవార్ సాయినాథ్ గారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే దేశ చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని,తద్వారా నేరాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవచ్చని వివరించారు.ప్రస్తుత సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వేధింపుల నుండి తప్పించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఆపద సమయంలో భయం వీడి ధైర్యంగా ఎలా పోరాడాలో సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ దేవేందర్,అకాడమిక్ ఇంచార్జ్ ఎస్.పోతన్న,విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఉన్నతికి

## తల్లిదండ్రుల సహకారం అవసరం

**సారంగాపూర్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల సహకారం అవసరమని,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కందూరి శంకర్ అన్నారు.బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 23న శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తున్నామని,సమావేశంలో విద్యావిషయక పురోగతి,రాబోవు పరీక్షల సన్నద్ధత, తదితర అంశాలపై సమావేశం ఉంటుందని,సమావేశానికి కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.



# శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 శాంతియుతంగా,స్వేచ్ఛగా,నిస్పక్షపాతంగా జరిగేలా 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్, పోలింగ్, లెక్కింపు వంటి కీలక కార్యక్రమాల సమయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం పోలింగ్



ముగిసే సమయానికి నిర్ణయించిన 48 గంటల వ్యవధిలో నిబంధనలను ఉల్లంఘించే కార్యక్రమాలు, బహిరంగ సమావేశాలు నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి బహిరంగ సభ, ఊరేగింపు, ప్రసంగాలు, ప్రసార, ప్రచార సాధనాల ద్వారా ప్రచారం, ఓటర్లను ప్రభావితం చేసే కార్యక్రమాలను నిర్వహించడం నిషిద్ధమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆయుధాలు కలిగి ఉండడం, ప్రచార వాహనాలు, ప్రచారం చేయడం, 5 కంటే ఎక్కువమంది కలిసి ఉండడం, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారత్ నాగరిక్ సురక్ష సంహిత చట్టంతో పాటు ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

## - రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి - క్షేమంగా ఇంటికి తిరిగి రండి- 300 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు.- నిష్ణాతులైన రిమ్స్ వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ.- ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో టాక్సీ లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్




మహాజన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలలో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆటో యజమాని అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని



తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష నందు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన 300 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ సుమన్ మరియు ప్రశాంతి చే వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. మూడు నెలలకు ఒకసారి కంటి పరీక్షలను చేస్తూ ఉండాలని, ఖాళీ కడుపుతో వాహనాలను నడపవద్దని సూచించారు. ప్రతిరోజు వ్యాయామం చేస్తున్నప్పుడు ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో నడుపుతున్న వాహనాలపై, ఆటోల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఆటోలు, వాహనాల ద్వారా నేరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, బి ప్రణయ్ కుమార్, రిమ్స్ వైద్యులు ప్రశాంతి, సుమన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

## - ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు.

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని 18 వార్డు.రణదీవ్య నగర్ లో ఎమ్మార్పీఎస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన అరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.అదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులలో జనాభాలో అగ్రభాగాన ఉన్న మాదిగలకు 6 రిజర్వేషన్ స్థానాలతో పాటు జనరల్ స్థానాలలో అన్ని పార్టీలు బి ఫామ్ లు కేటాయించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.జనరల్ స్థానాల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేసే స్థాయిలో మాదిగల జనాభా ఉంది, ఇట్లాంటి నేపథ్యంలో మాదిగ జాతిని విస్మరించే పార్టీలు రాజకీయంగా తగు మూల్యం చెల్లించుకోక తప్పదని



హెచ్చరిస్తున్నాము.అన్ని రాజకీయ పార్టీలు ఒకే సామాజిక వర్గానికి వత్తాసు పలకడం సామాజిక న్యాయానికి తూట్లు పోడవడమేనని, ఇలాంటి రాజకీయ పార్టీలకు మాదిగలను ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని గుర్తు చేస్తున్నాం.. మాదిగ జాతి అస్తిత్వాన్ని ఉనికిని రాజకీయ ఎదుగుదల శక్తికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, ఆరేపల్లి గణేష్, జిల్లా కార్యదర్శి గడి చందా మోహన్, పుల్లూరి రాజన్న, చందల అశోక్, ఉమేష్, పుష్ప, పోచన్న, గంగాధర్, రమేష్, చిన్నయ్య ప్రమోద్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ కాలసూచి -2026 ఆవిష్కరణ

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణా స్టేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ రవికుమార్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ట్రెజరీ కార్యాలయం ఉట్నూర్ ఎటీ ఓ ఆఫీస్ ఉట్నూర్‌లో ఎ టీ ఓ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ రాఘవేందర్ చే ఎస్‌టీయుటీఎస్ ఆదిలాబాద్ జిల్లా కాలసూచి 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎస్ టీ యు టీ ఎస్ డైరీ ని మరియు మేధావి ప్రచురణ డైరీ అనుబంధం ను ఎ టీ ఓ అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎ టీ ఓ రాఘవేందర్ మాట్లాడుతూ ఎస్టీ యూ సంఘం గత 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నదని కొనియాడారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం డిఏ ప్రకటించినందుకు ధన్యవాదములు తెలుపుతున్నానని అదేవిధంగా ఉద్యోగుల పెండింగ్ బిల్స్ చెల్లించి, మిగితా డిఏలను కూడా అన్నింటినీ ప్రకటించి సీపీస్ వారికి డిఏ ఏరియర్స్ చెల్లించాలని 60%ఫిట్మెంట్‌తో పి ఆర్ సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ టీ యు రాష్ట్ర నాయకురాలు శీతల్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఆత్మారం,పి.అనిత, శ్రీధర్, సంతోష్, శ్రీనివాస్, ఎ టీ ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కోలాంగూడలో కొమురం సూరు విగ్రహానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘన నివాళి

## - ఆదివాసుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం, గిరిజనుల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు కొమురం సూరు త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఉట్నూర్ మండలం కోలంగూడ గ్రామంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి కొమురం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో అణచివేతకు



వ్యతిరేకంగా కొమరం సూరు సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు.గిరిజనుల హక్కుల కోసం కొమురం సూరు సాగించిన పోరాటం ప్రతి తరానికి మార్గదర్శకమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న (అటవీ భూమి హక్కుల) పట్టాల సమస్యను సమగ్రంగా పరిష్కరిస్తామని, అర్హులైన ప్రతి ఆదివాసీకి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా సౌర జల గిరి వికాసం పథకం ద్వారా గిరిజన భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వివరించారు. గిరిజనులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, ఆధునిక సాగు పద్ధతులు, అధిక ఆదాయం ఇచ్చే పంటలను అవలంబించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్,పి ఓ యువరాజ్ మర్మాట్, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు.

## కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి

# స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ ప్రజలకు తాను అండగా ఉంటానని ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో జరిగిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.7వ వార్డు కేఆర్కే కాలనీ నుండి సాయిరామ్ మహారాజ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, అల్చెట్టి నాగన్న ఆధ్వర్యంలో 10 వార్డు రాంనగర్ నుండి పెద్ద సంఖ్యలో కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పేదవాళ్లకు సేవ చెయ్యడానికి తాను ఎప్పుడూ ముందుంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక మంచి సంక్షేమ పథకాల పట్ల ప్రజలనుండి మంచి స్పందన వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.అందుకే ఇతర పార్టీల నుండి కూడా నిత్యం తమ పార్టీలోకి చేరికలు జరుతున్నాయన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటి పీఠాన్ని కైవసం చేసుకుంటామన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అంతా కష్టపడి పని చేస్తామన్నారు.అనంతరం బేల మండలం పాఠన్ సర్పంచ్ గెడం గులాబ్ , ఉప సర్పంచ్ రాజు ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, బేల కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఫైజుల్లాఖాన్, పాఠన్ సర్పంచ్ గెడం గులాబ్ , ఉప సర్పంచ్ రాజు , గణపతి రెడ్డి ,ప్రకాష్, నానాజీ, రఫీక్, అశోక్ , రాంరెడ్డి,పురుషోత్తం రెడ్డి, అశోక్ రెడ్డి,గోవింద, రాజి రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి ఆకాష్ రెడ్డి సూరజ్ తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలి



- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:**

జైనూర్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు రానున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపునిచ్చారు. ఈ మేరకు జైనూరు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గురువారం (తేదీ 22-01-2026) ఉదయం 10:00 గంటలకు జైనూరు మండలం జంగాం గ్రామ సమీపంలో డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలకడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జంగాం గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేస్తారని చెప్పారు. మధ్యాహ్నం 12:00 గంటలకు బూసిమెట్ట క్యాంపు వద్ద పలు అభివృద్ధి పథకాల మంజూరును డిప్యూటీ సీఎం ప్రకటించి, ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1:00 గంటలకు కెరమెరి మండలం మోడీ గ్రామాన్ని సందర్శిస్తారని, అనంతరం జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నింటిని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆత్రం సుగుణక్క కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు ఉయిక చందన్ షా, రాథోడ్ రాందాస్, ఉయిక చందు, కుమ్రం దుందేరావ్, శంకర్, పెందోర్ ప్రకాష్, దత్తు, అస్లాం, అబ్దుల్, మహ్మద్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**నస్పూర్, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణం పద్మశాలి సంఘం, శ్రీ లక్ష్మి గణపతి శివ మార్కండేయ మహాదుర్గ దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం,





పతాక ఆవిష్కరణ చేశారు. ఆలయ ప్రధాన పూజారి రాంబట్ల ఆనంద్ శర్మ, అర్చకులు సాత్విక్, ఆకాష్ నేతృత్వంలో శాస్త్రోక్తంగా రుద్ర హోమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్-ఉమారాణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం, ఆలయ కమిటీ అధ్యక్షులు చిలగాని బొడ్డయ్య, సిరిపురం రామన్న, మహిళా అధ్యక్షురాలు చిప్ప సులోచన, గౌరవ అధ్యక్షులు మాటేటి వెంకన్న, కొండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుందారపు రమేష్, తాటం మల్లేష్, మహిళా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సరోజన, కోశాధికారి చిప్ప రాజబాబు, సబ్బని భాస్కర్, ఉపాధ్యక్షులు కటకం లక్ష్మణ్, ఆడేటి రాజన్న, కుందారపు రాములు, క్యాతం రాజేష్, ఆడేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గిరి వికాసం పథకం ద్వారా రైతులకి సోలార్ పంపు సెట్లు మంజూరు

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్:** తిర్యాణి మండలం కౌటాగాం గ్రామ పంచాయతీ రైతులు గిరివికాసం పథకం కింద వ్యవసాయ సోలార్ పంపు సెట్లు కావాలని స్థానిక కుంరం భీమ్ జిల్లా డిఎఫ్ఓని కలవడం జరిగింది, అతను సానుకూలంగా స్పందించి 42 మంది రైతులకు సోలార్ పంపు సెట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కౌటాగాం సర్పంచ్ కథలే మంజుల మధుకర్ , పలువురు రైతులు టెకం భారీకరావు, కుంరం శంకర్, చిక్రమ్ దొందిరావు, రైసిడం తెలంగారావు, చిక్రమ్ కిషనరావు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గుండాల సర్పంచ్ ఆధ్వర్యంలో మంచినీటి కష్టాలపై స్పెషల్ డ్రైవ్

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్:**

తిర్యాణి మండలం గుండాల గ్రామపంచాయతీలో మంచినీళ్లకి ఇబ్బందిగా ఉందని గ్రామ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లడంతో సర్పంచ్ సోము వెంటనే స్పందించి పలు గుడాల్లో బోర్వెల్ రిపేర్ మరియు బోర్ పైపులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ గారి పనితీరుపై సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బోర్వెల్ సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ మైనారిటీలకు కేటాయిస్తే సహించేది లేదు

**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని రెండు మున్సిపాలిటీలలో చైర్మన్ పదవి మైనార్టీలకు అప్పగిస్తే సహించేది లేదని బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీ బిసి జనరల్ కాగా కాగజ్నగర్ మున్సిపాలిటీ బిసి మహిళకు రిజర్వేషన్ ఉన్నందున బిసి వర్గాల్లోని ఏ కులానికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చిన తమ మద్దతు ఉంటుందని తెలిపారు. మైనారిటీలకు మున్సిపల్ చైర్మన్ అమ్ముకుంటే రాజకీయ పార్టీలకు బీసీ వర్గాలు తగిన బుద్ది చెపుతాయని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ముందుగానే చైర్మన్ అభ్యర్థిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువ నాయకులు జంజిరాల శ్రీనివాస్, కోడం అజయ్, జంజిరాల సతీష్ ఆవిడపు తరుణ్ తదితరులు ఉన్నారు.

## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జె.శ్రీధర్

**రామకృష్ణాపూర్, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

రామగుండం కమిషనరేట్ పరిధిలో సాధారణ బదిలీలో భాగంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న ఎల్ భూమేష్ భూపాలపల్లికి బదిలీ కాగా అతని స్థానంలో జైపూర్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై జె. శ్రీధర్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, నేర నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యల కోసం ఎప్పుడైనా స్టేషన్‌కు రావచ్చని అని అన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ నర్సరీ పనులు ప్రారంభం

**సారంగాపూర్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తాండ్ర (జి ) గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ నర్సరీ పనులను బుధవారం రోజు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ కొప్పుల వెన్నెల నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి గంగన్న, వార్డ్ మెంబర్లు షేక్ మౌలానా, రవి, రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మిరెడ్డి, కారోబార్ లస్మన్న, నాయకులు సాయన్న, భూమేష్, నర్సయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి జ్ఞానప్రదాయినిని దర్శించుకోవడం నా అదృష్టం

- పద్మశ్రీ గరికపాటి నరసింహ రావు

**ముధోల్, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**



దక్షిణ భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన జ్ఞాన ప్రధాని క్షేత్రమైన బాసరలో ప్రముఖ ప్రవచనకర్త పద్మశ్రీ డా. గరికపాటి నరసింహారావు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. పద్మశ్రీ గరికపాటి నరసింహారావుకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చక వైదిక బృందం, అమ్మవారి శేషవస్త్రంతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ ఈవో అంజనీదేవి ఆలయ వైదిక బృందం. ఈయన వెంట బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ప్రవచనాలు అందించా రూ, గరికపాటి సభకు భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు పాల్గొన్నారు.

## నేవీ ఉద్యోగం సాధించిన మైలాపూర్ గ్రామ బిడ్డ కు అభినందనలు

**ముధోల్, సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని మైలాపూర్ గ్రామానికి చెందిన అంతగిరి శ్రీధర్ భారత నేవీలో ఉద్యోగం సాధించిన సందర్భంగా ఆయనను మాజీ శాసనసభ్యులు, ముధోల్



నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భోస్లె నారాయణ రావు పాటిల్ అభినందించారు. ఎంతో కష్టపడి, పట్టుదలతో నేవీలో ఉద్యోగం సాధించిన శ్రీధర్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శ్రీధర్ తల్లిదండ్రులను కూడా అభినందిస్తూ, గ్రామానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాసర మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, గ్రామస్తులు రాజు దేశాయ్, నర్సయ్య, శీను పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ముధోల్ సూర్య మేజర్ న్యూస్ :**

తానూర్ మండలం భోసి గ్రామంలో 19 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

## మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ద్వారా మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి కోసం అనేక రకాల కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మహిళలకు పావలా వడ్డీకి రుణాలు అందజేయడం మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం, పెట్రోల్ పంపులు మంజూరు చేయడం, షాపింగ్ కాంప్లెక్స్ లో షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించడం, మహిళలకు స్వయం ఉపాధి పథకాలు ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ముఖ్యంగా మహిళలకు విద్య అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే వారి కుటుంబం బాగుపడుతుందని కుటుంబాలు బాగుపడతే గ్రామాలు బాగుపడతాయి అని అన్నారు. తెల్ల రేషన్ కార్డులో పేరు నమోదై ఉండి పార్టీలతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలను అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమాకాంత్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఎమ్మార్వో సుజాత, సిఐ రవీందర్, సిఓ శ్రావతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజూర సత్యం, మండల అధ్యక్షులు దోనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

